



1 పోలియో, 2. పక్షవాతము, 3. కండరముల బలహీనత, 4 మానసిక బలహీనత, 5 మతిభ్రమ 6 చెవి, కన్ను మాటలలో దోషము. 7· పార్కిన్‌సన్‌వ్యాధి 8 నొప్పులు (నడుమునొప్పి, కీళ్ళనొప్పి. వాతనొప్పి, తుంటినొప్పి వగైరా)

వ్యాధిపీడితులు తమ వ్యాధులను మా కవిరాజ్ జీతో సంప్రదించవచ్చును. వీరు ఎం ఏ, భిషగాచార్య ధన్వంతరి పట్టములు గలవారు అమెరికా కూడా వెళ్ళివచ్చారు వీరు ప్రధాన వైద్యులు ఆర్యావర్త పోలియో ఆశ్రమ్ న్యూఢిల్లీ—110015 (ఢిల్లీలోను మరియు మహారాష్ట్రలోను పార్టు 1 నందు రిజిస్టరైనది)

గుల్బర్గ 16—11—74 మ 2 నుండి 6 మోహన్ లాడ్జి, అనెక్స్‌మిల్ రోడ్, ఫోన్ 294

హైదరాబాద్ 17—11—74, 18—11—74 ఉ 9 నుండి 12, మ 2 నుండి 4 తాజమహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్, ఫోన్ 40181

కర్నూల్ 19—11—74 ఉ 9 నుండి 12 మ 2 నుండి 4, ఉడ్‌లాండ్స్ హోటల్, ఫోన్:220

బళ్లారి 20—11—74 మ 12 నుండి 3, మీనాక్షి లాడ్జి 149, బెంగుళూరు రోడ్, ఫోన్.362

బెంగుళూరు 21—11—74, 22—11—74 ఉ 9 నుండి 12, మ 2 నుండి 4, మద్రాసు ఉడ్‌లాండ్స్ హోటల్. 5 సంపంగిటాంక్‌రోడ్, ఫోన్ 74111.

వెల్లూరు 23—11—74 ఉ 9 నుండి 12 మ 2 నుండి 4, అరుణ్ హోటల్

మద్రాసు 24—11—74 25—11—74 ఉ 9 నుండి 12, మ.2 నుండి 4 ఉడ్‌లాండ్స్ హోటల్, మైలాపూర్ ఫోన్ 83111

కడప 26—11—74 ఉ 9 నుండి 12 మ 2 నుండి 4 ప్రతాప్ లాడ్జి.

నెల్లూరు 27—11—74 ఉ 9 నుండి 12 మ 2 నుండి 4 రాఘవ విహార్.

ఒంగోలు 28—11—74 ఉ 9 నుండి 12, మ 2నుండి 4 అభిలాష్ హోటల్, జి టి రోడ్ ఫోన్ : 171.

కాకినాడ 29—11—74 ఉ 9 నుండి 1 హోటల్ వసంతవిహార్, సుభాష్ రోడ్, ఫోన్ : 286,

విశాఖపట్నం 30—11—74 ఉ 9 నుండి 12 మ 2 నుండి 3 హోటల్ పూటి, డాబాగార్డెన్స్ ఫోన్ : 2493

రాజమండ్రి 1—12—74 ఉ 9 నుండి 12, మ 2 నుండి 3 శాంతి నివాస్, మెయిన్‌రోడ్ ఫోన్ . 267.

విజయవాడ 2—12—74 ఉ 9 నుండి 12 మ 2 నుండి 3 మాడరన్ కేఫ్, గవర్నర్ పేట ఫోన్ · 74532

బొంబాయి 9—12—74 10—12—74 ఉ 9 నుండి 12, మ 2 నుండి 4 హెల్తు ప్యాలెస్, రూమ్ నెం 1 ఫస్టుఫ్లోర్, బిల్డింగ్ నెం 3 నవజీవన్ కాలనీ, లామింగ్‌టన్ రోడ్.

సంప్రదించుటకు ఫీజు రు 40 — ట్రీట్‌మెంట్ చార్జీలు అదనం.

**ARYAVARTA POLIO ASHRAM, ARYAVARTA BHAWAN**
79-E Kirti Nagar, New Delhi-110015
**Phone : 584344, 585635, 589319 Gram : "POLIOCURE"**

బ్రాంచి · బొంబాయి సెంట్రల్ · 101/3, నవజీవన్‌కాలనీ, కవిరాజ్ ఓంప్రకాశ్, ఎం ఏ భిషగాచార్య ధన్వంతరివారి విచిత్ర ప్రచురణయైన "Poliomyelitis and Ayurveda" అను గ్రంథందరఇంగ్లీషు రు 8—50, హింది రు 8—00 Polio and Myopathy రు. 2—00. Health రు 2—50

గమనిక — సంప్రదింపులు హిందీలేక ఇంగ్లీషు.


# మధ్యతరగతి మధురస్వప్నం

తనదీ అన్న ఓ స్వంత గూడు వుండడం—

వాళ్లమీదా వీళ్లమీదా ఆధారపడకుండా ఓ స్వంత వాహనముండడం—డన్‌లప్ పరుపు పైన స్ప్రింగ్ కాట్ మీద పడుకుని వెచ్చగా భర్త పరిష్వంగంలో కరిగిపోవడం—

మండు వేసవిలో ఎండనపడి వచ్చినప్రాణానికి ఇంత చల్లని మంచి తీర్థమివ్వడానికి వో మినీఫ్రిజ్—

వో సీలింగ్ ఫ్యాన్, వో సోఫాకమ్ బెడ్, వో గాడ్రెజ్ బీరువా, ఇవన్నీ ఈ ఇరవయ్యో శతాబ్దపు ఉత్తరార్థంలో ఎవరైనా కోరుకోదగిన కనీస సౌకర్యాలు కావా ?

మన్మథ దృష్టిలో కావు.

తన దృష్టిలో అవును.

ఈ ఉత్తర దక్షిణ దృక్పథాల మధ్య సయోధ్యకు తావులేదు. ఎవరో ఒకరు పూర్తిగా తన స్వభావాన్ని మార్చుకోవాలి. తనే మార్చుకుంది. కానీ అప్పుడప్పుడు తనలో తనకే బాధ కలుగుతుంటుంది.

ఇప్పుడు తన భర్త తన చెల్లెలి కోసమని తన జీవితంలోని ఆనందాన్ని త్యాగం చేస్తున్నాడు. రేపు ఆ చెల్లెలు పెళ్లై వెళ్లిపోయింతర్వాత వృద్ధులైన తలిదండ్రుల కోసమని మళ్లీ తన సుఖాన్ని త్యాగం చేస్తాడు. ఆ తర్వాత తమకు పుట్టే పిల్లల కోసమని తన ఆనందాన్ని కొంత త్యాగం చేస్తాడు. ఇట్లా త్యాగంతో, సేవాభావంతో ఆ జీవితంలో ప్రథమార్థమంతా గడచిపోతే ఉత్తరార్థంలో ఇంకా అతను సుఖపడేదేమిటీ ? — తనను సుఖపెట్టేదేమిటీ ? ...

ఈ రకమైన ఆలోచనల సాలెగూటిలోంచి ఆమె బయటపడక ముందే, మన్మథ మెల్లగా సైకిలు మీద వచ్చి ఉస్సురంటూ ఆమె ముందు దిగాడు. దిగుతూనే, "వెధవ సైకిలు, వెధవసైకిలని! టైరు పంక్చరైంది దారిలో. పంక్చరదీ వేయించుకుని, ఎంత తొందరగా వద్దామన్నా ..." అంటూ ఆగిపోయాడు క్షమాపణ చెప్పుకొంటున్నట్లు. అతనుమాట పూర్తి చెయ్యలేదు. కరుణ అతనివేపు జాలిగా చూసింది. అతని జుట్టంతా చెదిరిపోయింది. మొహం నిండా చెమట పట్టింది. సైకిలు తొక్కడంతో ప్యాంటు మడతలు నలిగిపొయ్యాయి. ఆయాసంతో మనిషిలో కొంత వగర్పు. స్కూటరు మీద సుధాకరం ఒక్కక్షణం ఆమె కళ్ళల్లో

